యువత క్రీడల్లో రాణించాలి

కిట్లను అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

బండ్లగూడ, అక్టోబర్ 3 : యువత విద్యతో పాటు క్రీడల్లో రా ణించాలని ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని బుద్వేల్ గ్రామంలో జీహెచ్ఎంసీ తరపున యువతకు క్రీడా కిట్లను పంపిణీ చేశారు. వీటితో పాటు మహిళ, పురుషులకు స్పోర్ట్స్ డ్రెస్‌లను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించి తెలంగాణ రాష్ట్రానికి పేరు ప్రఖ్యాతలు తేవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ సర్కిల్ జీహెచ్ ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్, కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్, బీఆర్ఎస్ నాయకులు ధర్మారెడ్డి, మహేశ్ పాల్గొన్నారు.

నేడు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

మణికొండ, అక్టోబర్ 3 : మణికొండ మున్సిపాలిటీలో బుధవారం పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాల్లో పాల్గొనేందుకు ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ విచ్చేయనున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఫల్గుణ్‌కుమార్ ఓ ప్రకటనలో తెలిపారు. దాదాపు రూ.10కోట్ల 70లక్షల మున్సిపాలిటీ సాధారణ నిధులతో నిర్మించిన కమ్యూనిటీ హాళ్లు, వైకుంఠధామాల అభివృద్ధి, ధోబీఘాట్, నాలాలపై వంతెనల నిర్మాణం, పార్కుల అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలను సాయంత్రం ఆరున్నర గంటలకు చేపడుతారని తెలిపారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్, కౌన్సిలర్లు, అధికారులు విధిగా హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కమిషనర్ ఫల్గుణ్‌కుమార్ విజ్ఞప్తిచేశారు.

శ్మశాన వాటికలో సౌకర్యాలు కల్పించాలి

ఉప కమిషనర్ రవికుమార్‌కు వినతిపత్రం అందజేస్తున్న గ్రామస్తులు

బండ్లగూడ, అక్టోబర్ 3 : ప్రేమావతిపేట గ్రామంలోని శ్మశాన వాటికలో మౌలిక వసతులు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, వాటి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని జైభీమ్ జై రామ్ సంఘం సభ్యులు రాజేంద్రనగర్ జీహెచ్ఎంసీ ఉప కమిషనర్ రవికుమార్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్మశాన వాటికలో 3ఫేజ్ కరెంట్ లేకపోవడంతో బోరు మోటర్ నిరూపయోగంగా ఉందన్నారు. దీంతో పాటు శ్మశాన వాటిక సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం సభ్యులు రాజ్‌కుమార్, సూర్యం, లేవిరాజ్, చంద్ర, శేఖర్, గౌతమ్, నాని, దేవదాస్, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థినికి ఆర్థిక సాయం

విద్యార్థులు చక్కగా చదువుకొని తమ భవిష్యత్తుకు బంగారు బాటలు వేసుకోవాలని కాకతీయ బిల్డర్స్ అధినేత బ్రహ్మాజీచౌదరి వెల్లడించారు. మణికొండ శివపురి కాలనీలో నివాసం ఉంటున్న పేద ఎంబీఏ విద్యార్థిని చదువుకునేందుకు ఆర్థిక ఇబ్బందులు రావడంతో సమస్యను కౌన్సిలర్ యాలాల నరేశ్‌కు కుటుంబ సభ్యులు వివరించారు. కాకతీయ బిల్డర్స్ అధినేత బ్రహ్మాజీచౌదరి దృష్టికి తీసుకువెళ్లడంతో ఆయన సానుకూలంగా స్పందించి ఇందు చదువు కోసం రూ.55 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. జాస్తి సతీశ్‌కుమార్, తుమ్మల శివ నాగేశ్వ రరావు, మంచిరేవుల రాఘవరెడ్డి, గోగినేని శ్రీనివాస్‌చౌదరి తదితరులు పాల్గొన్నారు. –మణికొండ, అక్టోబర్ 3:

కోట్లాది రూపాయలతో గ్రామాలాభివృద్ధి

- ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్
- పాలమాకుల,పిల్లోనిగూడలో అభివృద్ధి పనులు ప్రారంభం

పాలమాకులలో సీసీరోడ్డును ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్, తదితరులు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 3: కోట్లాది రూపాయలతో గ్రామాలు అభివృద్ధి చేస్తున్నట్లు ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ తెలిపారు. మంగళవారం శంషాబాద్ మండలంలోని పాలమాకుల, పిల్లోనిగూడ గ్రామాల్లో కోటి 50 లక్షల రూపాయలతో సీసీరోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులకు ప్రారంభం, శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ మాట్లాడుతూ పాలమాకుల గ్రామంలో కోటి 20 లక్షల రూపాయలతో నిర్మించిన సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు ప్రారంభం, సీసీరోడ్డుకు భూమిపూజ చేశారు. పిల్లోనిగూడ గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీహాల్ ప్రారంభం, సీసీరోడ్డు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలను ప్రారంభించినట్లు తెలిపారు. గ్రామాల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఆధ్వర్యంలో పట్టణాలు, పల్లెలు తేడా లేకుండా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు పేర్కొన్నారు. శంషాబాద్ మండలంలోని గ్రామాల అభివృద్ధికి

భవానీ నగర్‌లో విద్యుత్ లైన్ల పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

పార్టీలకు అతీతంగా నిధులు కేటాయించి అభివృద్ధి పనులు చేశానని వివరించారు. అన్ని వర్గాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్నట్లు అభివృద్ధి పనులు దేశంలో ఏరాష్ట్రంలో చేయడంలేదని వివరించారు. కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం ఆయా రాష్ట్రాల్లో అధికారంలో ఉన్న ప్రజలకు సంక్షేమ పథకాలు అమలు చేయడంతో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ముచ్చటగా మూడోసారి కేసీఆర్‌ను ముఖ్యమంత్రి చేయడం కోసం ఎదురుచూస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీపీ జయమ్మశ్రీనివాస్, జడ్పీటీసీ తన్విరాజు,వైస్ ఎంపీపీ నీలంనాయక్, ఎంపీడీవో వసంతలక్ష్మి, ఎంపీటీసీలు సరితరవీందర్, ఇందిరదేవికృష్ణాగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు చంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి మోహన్‌రావు, నీరటి రాజుముదిరాజ్, రవీందర్‌నాయక్, కృష్ణాగౌడ్, పీఏసీఎస్ చైర్మన్లు శ్రావణ్ గౌడ్,దవాణాకర్‌గౌడ్,సర్పంచ్‌లు బుచ్చమ్మ, రమేశ్‌యాదవ్, రాంగోపాల్, నాయకులు శ్రీధర్‌గౌడ్, హుమ్లానాయక్, రమేశ్‌గౌడ్, రాజునాయక్, గోపాల్‌నాయక్, జుర్కి రమేశ్, నర్సింహ్మలతో పాటు పలువురు పాల్గొన్నారు.

రూ. 43 లక్షలతో విద్యుత్ లైన్ల ఏర్పాటు..

బండ్లగూడ, అక్టోబర్ 3 : ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ అన్నారు. రాజేంద్రనగర్ డివిజన్ పరిధిలోని భవానీ కాలనీలో 33/11 కేవీ విద్యుత్ లైన్ల ఏర్పాటు కోసం రూ. 43 లక్షలతో చేపట్టనున్న పనులకు కార్పొరేటర్ అర్చన జయప్రకాశ్‌తో కలిసి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవానీ నగర్‌లో విద్యుత్ సమస్యలతో ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. కార్యక్రమంలో విద్యుత్ అధికారులు డీఈ రత్నాకర్, నాయకులు ప్రేమ్‌గౌడ్, రఘు యాదవ్, శ్రీనివాస్, అడికె అర్జున్, గుమ్మడి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నైపుణ్యతను వెలికితీసేందుకే వ్యాసరచన పోటీలు

శంషాబాద్ రూరల్, అక్టోబర్ 3 : విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికితీయడం కోసమే వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు మోర్డు స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు డాక్టర్ శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం శంషాబాద్ పట్టణంలోని గౌతమి కళాశాలలో మహ్మాతాగాంధీ జయంతి సందర్భంగా విద్యార్థులకు యువత సాధికారిత,ఉమెన్ ఎంపవర్‌మెట్ అంశాలపై 12 కళాశాలల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించినట్లు తెలిపారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ బహుమతులు అందజేశామని వివరించారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులలో నైపుణ్యతను వెలికితీయడం కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించామన్నారు.ముఖ్యంగా ఇంగ్లీష్ భాషపై పూర్తిస్థాయిలో పట్టు ఉంటే అన్ని రంగాలలో రాణించవచ్చునని వివరించారు. ఉన్నత చదువుల కోసం గ్రామీణ ప్రాంత విద్యార్థులు తక్కువ సంఖ్యలో ముందుకు వస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో గౌతమి కళాశాల ప్రిన్సిపాల్ హృదయరాజ్, మోర్డు సంస్థ సభ్యులు శివ, సైదులు,శ్రీకాంత్,లక్ష్మి ప్రశాంత్‌లతో పాటు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

బహుమతులు అందజేస్తున్న మోర్డు సంస్థ అధ్యక్షుడు శ్రీనివాస్

29 రకాల వైద్య సేవలు

ప్రభుత్వ వైద్యశాలలో 29 రకాల సేవలను ప్రజలకు అందిస్తునట్లు పెద్దషాపూర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ చుక్క ప్రభాకర్ తెలిపారు. మంగళవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రజలకు అందిస్తున్న వైద్య సేవలను ప్రజలకు తెలియజేస్తు పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రభాకర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రజలకు అనేక రకాల సేవలను అందిస్తు ముందుకు సాగుతున్నట్లు వివరించారు.

– శంషాబాద్ రూరల్, అక్టోబర్ 3

7న తల సీమియా, సికిల్‌సెల్ సొసైటీ వారి సదస్సు

బండ్లగూడ, అక్టోబర్ 3 : తల సీమియా, సికిల్ సెల్ సొసైటీ వారి ఆధ్వర్యంలో ఈ నెల 7న రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీలో రెండవ జాతీయ సదస్సును నిర్వహించనున్నట్లు తలసీమియా, సికిల్ సెల్ సొసైటీ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ఇతర దేశాల నుంచి పెద్ద ఎత్తున డాక్టర్లు, సైంటిస్టులు రానున్నట్లు వారు పేర్కొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

కొండాపూర్, అక్టోబర్ 3 : ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనలో రాజీపడేది లేదని ప్రభుత్వ విప్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. మంగళవారం ఆయన గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలో రూ. 7.65 కోట్లతో నిర్మించనున్న 1.5 కిలో మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణ పనులకు డివిజన్ కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి, బీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్, కార్పొరేటర్ జగదీశ్వర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సాయిబాబాలతో కలిసి శంకుస్థాపన చేశారు.

ఆటోల పార్కింగ్‌తో ఇక్కట్లు

గడిచిన నెల రోజులుగా నార్సింగి–మంచిరేవుల ప్రధాన రహదారిపై ఆటోలు ఇష్టానుసారంగా పార్కింగు చేస్తుండటంతో స్థానిక వ్యాపారులకు, రోడ్డుపై వెళ్లే వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోతున్నారు. ట్రాఫిక్ పోలీసులకు ఫిర్యాదు చేసినప్పటికి సకాలంలో స్పందించకపోవడంతో సమస్య రోజురోజుకు జటిలంగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ట్రాఫిక్ పోలీసులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. – మణికొండ,అక్టోబర్ 3

IN THE COURT OF THE HON'BLE IX ADDITIONAL DISTRICT JUDGE AT- L.B.NAGAR, R.R.DISTRICT
E.P. NO.1739 OF 2022
IN
O.S. NO. 37 OF 2005
BETWEEN
Pramod Bhansal
...DHR/ Plaintiff
AND
Gaudeti Arjunaiah & others
...JDRs/Defendence
To,
Mandeti Pentaiah JDR.No.3 S/o. Kistaiah, aged about 67 years occ. Agriculture, R/o. H.No.3-54, Tondupalli Village, Shamshabad Mandal, Ranga Reddy District.
Whereas the DHR/Plaintiff has instituted E.P. against you for registration of suit schedule of property in favour pg DHR/ Plaintiff. You are hereby summoned to appear in this court in person or by a pleader duty instructed and able to answer all material questions relayed to the E.P. or who shall be accompanied by some person able to answer all such questions on the 11th day of October,2023, at 10-30 A.M. to answer the E.P. claim.
Take notice that in default of your appearance the matter will be treated as heard and determined in your absence, (As per order of the Hon'ble IX Addl. District Judge, L.B.Nagar R.R.District) on Date: 11-10-2023.
Sd/- **K.Sai krishna Mohan Rao & M.P.Rajkumar,** Advocates
Hyderabad. **Cell. No. 9393882305**